క్లుప్తంగా

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



వేదపండితుల ఆశీర్వాదం పొందుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

బత్తలపల్లి: ఈదుల ముష్టూరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం సీతారామ లక్ష్మణ, హనుమ, వినాయక, గరుడ సమేత మూల విగ్రహ ప్రతిష్టను వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించారు. అంతకుముందు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. గ్రామ పెద్దలు ముష్టూరు నరసింహారెడ్డి, ప్రభాకరరెడ్డి పండితులతో ఎదురెళ్లి స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బోయ సాంబ, నాయకులు డి.చెర్లోపల్లి క్రిష్టా, వీరనారప్ప, వెంకటరెడ్డి, రాఘవంపల్లి శివారెడ్డి, రంగారెడ్డి, ఓబుళాపురం నాగభూషణ, ఆలయ ధర్మకర్త సుధాకర రెడ్డి, దేవా, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

భూముల పరిరక్షణకు డివిజన్‌స్థాయి టాస్క్ ఫోర్స్



మాట్లాడుతున్న ఆర్డీఓ మహేష్

ధర్మవరం అర్బన్: ప్రభుత్వ భూముల పరిరక్షణకు డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ టీం సమర్థవంతంగా పని చేయాలని ఆర్డీఓ మహేష్ ఆదేశించారు. బుధవారం ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ టీం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు పలు శాఖల నుంచి సూచనలు, సలహాలు, ఫిర్యాదులు స్వీకరించాలని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.

ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి

చెన్నేకొత్తపల్లి: విద్యాహక్కు చట్టం కింద ఒకటో తరగతిలో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి-2 ప్రసూన్‌కుమార్‌నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ఉచిత విద్య కోసం 25 శాతం సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అనాథలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీ, మైనార్టీ, ఓసీ, అల్పాదాయ వర్గాల వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు తల్లిదండ్రుల ఆధార్‌కార్డులు, విద్యార్థి వయసు ధ్రువీకరణ పత్రం తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం www.cse.ap.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి మే 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

విద్యార్థికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు

కదిరి టౌన్: పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్‌లో ఉన్న మురళి, రమణమ్మ దంపతుల కుమారుడు బి.సంతోష్ ఇంటర్మీడియట్‌లో 989 మార్కులు సాధించాడు. బుధవారం విద్యార్థిని కదిరి పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ఉన్నత విద్య కోసం విద్యార్థి తల్లిదండ్రులకు రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే పదో తరగతిలో కదిరి టౌన్ పరిధిలో టాపర్స్‌గా నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆత్మారెడ్డి, శివారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు



షెక్షావలి (ఫైల్)

ధర్మవరం అర్బన్: తన భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశామని టూటౌన్ సీఐ రెడ్డప్ప బుధవారం తెలిపారు. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన షేక్ షెక్షావలి చేనేత మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మగ్గం సరిగ్గా నడవక తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక ఈనెల 16వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో భార్య షేక్ శంషాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. షేక్ షెక్షావలి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

‘పది’లో మెరిసిన విద్యార్థులు


శ్రావణి, 596


కె.ప్రణవి, 595


సాయి కీర్తి, 592


ఇందు, 592


అజయ్ కుమార్, 590


ఆకాష్ కుమార్ రెడ్డి, 589


సి.కీర్తన, 588


సాయి పూర్ణిమ, 587


యాసీన్, 583


ఆర్.మనీషా, 581


మధులత, 580


ఎం.శ్రీనాథ్, 580

ధర్మవరం అర్బన్: స్థానిక ఎమ్మార్సీలో బుధవారం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ధర్మవరం మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్‌నాయక్ మాట్లాడుతూ.. బీఎస్‌ఆర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి మనోజ్ కుమార్ 594, సుందరయ్య నగర్ శ్రీగణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి గౌతమ్‌కృష్ణ 593, ఓబులేసు 590 మార్కులతో ప్రతిభ చాటారని తెలిపారు. ఆ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. పట్టణంలోని ప్రియదర్శిని పాఠశాల విద్యార్థిని శ్రావణి 596 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచింది. కాకతీయ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి యు.విష్ణు 595, పీసీఎంఆర్ పాఠశాల విద్యార్థి రుత్విక్ రాయల్ 595 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. మండలంలో ఎంజేపీ రేగాటిపల్లి పాఠశాల 94 శాతం సాధించి మొదటి స్థానంలో నిలవగా కేజీబీవీ 86 శాతం, బీఎస్‌ఆర్ బాలుర ఉన్నత పాఠశాల 76 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

77 శాతం ఉత్తీర్ణత..

అమడగూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 77 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు జిలాన్ బాషా, సంపూర్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో మొత్తం 8 ఉన్నత పాఠశాలలు ఉండగా.. 195 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 150 మంది ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థిని సింధూర 557, మహమ్మదాబాద్ పాఠశాల నుంచి మేఘన 546, అమడగూరు పాఠశాల నుంచి సాయిదీక్షిత 540 మార్కులతో సత్తా చాటారు. చినగానిపల్లి ఉన్నత పాఠశాల 86 శాతం ఉత్తీర్ణత సాధించి, మండలంలో మొదటి స్థానంలో నిలిచినట్లు ఎంఈఓలు తెలిపారు.

తలుపుల మండలంలో..

తలుపుల: మండలంలో బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆర్.మనీషా 581, ఎం.శ్రీనాథ్ 580, ఎస్.నూర్‌మహమ్మద్ 576 మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా 274 మంది పరీక్షలకు హాజరుకాగా.. 231 మంది ఉత్తీర్ణులయ్యారు. 84.31 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

83.4 శాతం ఉత్తీర్ణత

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా పది పబ్లిక్ పరీక్షల్లో 83.4 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. గాండ్లపెంట పాఠశాలలో గంగాదేవి 570, కటారుపల్లి పాఠశాలలో కావ్యశ్రీ 553, రెక్కమాను పాఠశాలలో తేజ్‌కుమార్ 536, తుమ్మలబైలులో షబానా 508, నీరుకుంట్లపల్లి పాఠశాలలో అజయ్ 488, కేజీబీవీలో తేజశ్రీ 574, శాంతినికేతన్ పాఠశాలలో శ్వేత 518 సాధించారు. ఆదర్శ ప్రైవేటు పాఠశాలలో కీర్తన 588 మార్కులు సాధించింది.

బ్లూమూన్ విద్యార్థుల ప్రతిభ

కదిరి అర్బన్: కదిరి మున్సిపల్ పరిధిలోని బ్లూమూన్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం వంద శాతం ఫలితాలను సాధించినట్లు చైర్మన్ శివశంకర్ తెలిపారు. ప్రతి ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు పేర్కొన్నారు. ఆకాష్ కుమార్‌రెడ్డి 589, సాయి పూర్ణిమ 587, కౌశల్‌రెడ్డి 586, షారుక్ 585, యాసీన్ 585, బాలాజీ 584, దివ్యాంకిత 583, యాస్మిన్ బాను 583, రెడ్డి నరసింహ 583, నూర్ అఫ్జల్ 580 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.

ఓడీచెరువు మండలంలో..

ఓడీచెరువు: మండల వ్యాప్తంగా 667 విద్యార్థులకు గాను 527 మంది విద్యార్థులు 79 శాతంతో ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు సురేష్ , రమణ లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో గౌనిపల్లి అత్యధికంగా 586 మార్కులు, ఓడీచెరువు ఉన్నత పాఠశాల 578 మార్కులతో ద్వితీయ స్థానంలో, ప్రైవేట్ పాఠశాలలో 597, 596, 595 మార్కులతో నిలిచారు.

60.50 శాతం ఉత్తీర్ణత నమోదు

నల్లచెరువు: మండల వ్యాప్తంగా 281 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా.. 170 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు తిరుపాల్ నాయక్, చెన్నకేశవులుతెలిపారు. కేజీబీవీలో 36 మందికి గాను 29 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో 61 మంది, నల్లచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో 66 మంది, తవళంమర్రి జిల్లా పరిషత్ పాఠశాలలో 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. నల్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సాధిక 593 మార్కులు సాధించింది. కదిరి బ్లూమూన్ కళాశాలలో చదివే బొమ్మిరెడ్డిపల్లికి చెందిన సోమగుట్ట ఆకాష్ కుమార్‌రెడ్డి 589 మార్కులు, పి.అజయ్ కుమార్ 582, జెడ్పీహెచ్ స్కూల్ తవళం మర్రి, హర్షవర్ధన్ 576 జెడ్పీహెచ్ స్కూల్ నల్లచెరువు, తేజశ్విని 570, పి.ఆయేషా సిద్దిక 560, పి.రోహిత 560 ఉత్తమ మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓలు తిరుపాల్ నాయక్, చెన్నకేశవులు ఉపాధ్యాయులు సుబహాన్, షఫీ తదితరులు అభినందించారు.

72 శాతం ఉత్తీర్ణత

నల్లమాడ: మండలంలో పదో తరగతిలో 72.14 శాతంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 359 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 261 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 101 మంది బాలుర, 160 మంది బాలికలు ఉన్నారు. ఆర్. రామాపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన పి. మధులత 580 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. నల్లమాడలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఇ. వెంకటేష్ నాయక్ 564 మార్కులతో ద్వితీయ స్థానం, దొన్నికోట ఉన్నత పాఠశాలకు చెందిన కె. మహిత శ్రీ 559 మార్కులతో తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు.

61 శాతం ఉత్తీర్ణత

ఎన్‌పీకుంట: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 61 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు సుబ్బిరెడ్డి, గోపాల్‌నాయక్ లు తెలిపారు. మొత్తం 196 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 120 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జగన్మోహన్‌నాయుడు 543 మార్కులు సాధించాడు.

మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

తనకల్లు: పదవ తరగతి ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, గిరిజన బాలికలు గురుకుల పాఠశాలతో పాటు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. కేజీబీవీలో మొత్తం 39 మంది విద్యార్థినులకు గానూ 36 మంది పాస్ అయ్యారు. భువనేశ్వరీ 520 మార్కులతో సాధించింది. గిరిజన గురుకుల పాఠశాలలో 79 మందికి గానూ 66 మంది ఉత్తీర్ణులయ్యారు. తేజేశ్వనీకి 507 మార్కులు వచ్చాయి.

68.06 శాతం ఉత్తీర్ణత..

బత్తలపల్లి: మండలంలో 68.06 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు చాముండేశ్వరి, సుధాకర్ నాయక్ తెలిపారు. నల్లబోయనపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన కప్పల అజయ్‌కుమార్ 590 మార్కులు సాధించాడు. బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.మదీహా 574 మార్కులు సాధించింది. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన బి.గణేష్ 565 మార్కులు సాధించాడు. వంద శాతం ఉత్తీర్ణతతో షిర్డీసాయి హైస్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. 52.22 శాతం ఉత్తీర్ణతతో బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాల వెనుకబడింది.

ఆదిత్య విద్యార్థుల సత్తా

ధర్మవరం రూరల్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఆదిత్య స్కూల్ సత్తా చాటారు. మొత్తం 30 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 500కు పైగా 13 మంది, 550కి పైగా 5 మంది మార్కులు సాధించారన్నారు. శ్రీనివాస్ 585, సంతోష్‌రెడ్డి 567, యతీష్ 562 మార్కులు సాధించారని కరస్పాండెంట్ జనార్దన్ తెలిపారు.

తాడిమర్రి మండలంలో..

తాడిమర్రి: మండల వ్యాప్తంగా 221 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 132 మంది ఉత్తీర్ణత సాధించారు. జీ.విశ్వతేజ 544, డీ.దుర్గేశ్వరి 539, కేజీబీవీ విద్యార్థిని శరణ్య 534 మార్కులు సాధించారు.

పదిలో తగ్గిన ఉత్తీర్ణత శాతం

చెన్నేకొత్తపల్లి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఈసారి ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండలం నుంచి 430 మంది బాలబాలికలు పరీక్షలు రాయగా 211 మంది మాత్రమే పాసయ్యారు. మండల ఉత్తీర్ణత శాతం 49.06గా నమోదైంది. యశశ్విని 577, చరణ్ 577, నరేంద్ర 571, ప్రశాంత్ 566 మార్కులతో మెరిశారు.

60.06 శాతం ఉత్తీర్ణత..

కనగానపల్లి: మండలంలో 60.6 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ అరుణమ్మ తెలిపారు. ప్రేక్షిత 563, బి.గాయత్రి 545, యోక్షిత 543 మార్కులు సాధించారు. చంద్రాచెర్ల గ్రామానికి చెందిన విద్యార్థిని కె.ప్రణవి పదో తరగతి పరీక్షల్లో 595 మార్కులు సాధించింది.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ

పుట్టపర్తి అర్బన్: ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో పుట్టపర్తి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జగరాజుపల్లి కేజీబీవీ పాఠశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఇక పాఠశాలల్లో మండలంలోనే అత్యధిక మార్లు సాధించిన వారిలోనిడి మామిడి పాటశాలలో సాహితి 582 మార్కులు సాధించింది. రెండవ అత్యధిక మార్కులు ఓనుములపల్లిలో భవ్యశ్రీ 579 మార్కులు సాధించింది. ఇక పెడపల్లి ఉన్నత పాటశాలలో సునంద్ నాయక్ 570 మార్కులు, బీడుపల్లి ఉన్నత పాఠశాలలో ఆఏషాభాను 566 మార్కులు, ఏపీ మోడల్ స్కూల్ లో ప్రభు చరణ్, 560 మార్కులు, వెంగళమ్మచెరువు పాఠశాలలో దీపిక 557 మార్కులు, గంగిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఆశ్రిత 538 మార్కులు,జగరాజుపల్లి కేజీబీవీలో ప్రణవీ 526 మార్కులు, పుట్టపర్తి ఉన్నత పాఠశాలలో నవీన్ 522 మార్కులు, జగరాజుపల్లి ఉన్నత పాఠశాలలో త్రివికాస్ 518 మార్కులు సాధించి ఆయా పాఠశాలల టాపర్లుగా నిలిచారు.

రూపా రాజా పీసీఎంఆర్ విద్యార్థుల ప్రతిభ


రిత్విక్ రాయల్, 595


గంగా భవానీ రాజ్, 589


చరణ్య రెడ్డి, 585


లిఖిత్, 585

ధర్మవరం రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రూపా రాజా పీసీఎంఆర్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. స్కూల్ టాపర్‌గా రిత్విక్ రాయల్ 595, గంగా భవానీ రాజ్ 589, చరణ్యరెడ్డి 585, లిఖిత్ 585, రషీపా 584, వైష్ణవి 583, హరిణి 582, మహతి 580 మార్కులు సాధించారు. 540కి పైగా మార్కులు 51 మంది విద్యార్థులు, అలాగే 500 పైగా మార్కులు 92 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్స్ రూపా రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

యశోద విద్యార్థుల సత్తా


జితేంద్ర, 592


తనుశ్రీ, 591


వైష్ణవి, 590

ధర్మవరం రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో యశోద పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 166 మందిలో 590కి పైన ముగ్గురు, అలాగే 580 పైన 24 మంది, 540 పైన 48 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ తెలిపారు. జితేంద్ర 592, అలాగే తనూశ్రీ 591, వైష్ణవి 590 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విజయోత్సవ సభ నిర్వహించారు.

కాకతీయ విద్యానికేతన్ హవా


యు.విష్ణు, 595


పి.లిఖిత, 590


ఎం.హాసిని, 584

ధర్మవరం అర్బన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ఫౌండర్ శెట్టిపి రామిరెడ్డి, కరస్పాండెంట్ నిర్మలా దేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాష్ రెడ్డి, శెట్టిపి వద్మ తెలిపారు. 68 మంది విద్యార్థులకు గాను 68 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోనే కాకతీయ విద్యానికేతన్ పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. యు.విష్ణు 595, పి.లిఖిత 590, ఎం.హాసిని 584, జి.నహాన 583, టి.కుసుమ 579 మార్కులు సాధించారన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు వందశాతం ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయిన ఏకైక పాఠశాల కాకతీయ విద్యానికేతన్ అని తెలిపారు.

ముదిగుబ్బ మండల విద్యార్థుల సత్తా

ముదిగుబ్బ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ముదిగుబ్బ మండల విద్యార్థుల సత్తా చాటారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 9, ప్రైవేటు పాఠశాలలు 6 ఉన్నాయి. మొత్తం 540 మందికి గాను 429 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. 84.12 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సాయికీర్తి 592 (రామకృష్ణ విద్యాలయం), ఇందు 592 (సాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్), అదే విధంగా హర్షవర్ధన్ 589 (బాలుర ఉన్నత పాఠశాల), రమ్యశ్రీ 589 (పీఏస్ స్కూల్) మార్కులు సాధించారు.

పర్యాటకులపై దాడి అమానుషం



మానవహారంగా ఏర్పడి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుట్టపర్తి టౌన్: జమ్ముకాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడిని వైఎస్సార్‌సీపీ నాయకులు ఖండించారు. బుధవారం పట్టణంలోంలో సత్యమ్మ కూడలిలో మనవహారంగా ఏర్పడి కొవ్వొత్తులతో అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగాఓబుళపతి, ఎంపీపీ రమణారెడ్డి, అర్బన్ కన్వీనర్ రవినాయక్, కొత్తచెరువు మండల కన్వీనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్లు సాయిగీత, మాజీ కన్వీనర్ గంగాద్రి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, మాజీ అగ్రిబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, నాయకులు కవిత, భారతి, ఎస్డీడీ నరశింహులు, సుధాకర్ నాయక్, ధనుంజయరెడ్డి, విజయకుమార్‌నాయక్, రామస్వామినాయక్, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరాముడు, బాబు, అశోక్, ఎల్లప్ప, రామంజనేయులు, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని పలువురు నాయకులు అన్నారు. ఉగ్రవాదుల దాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జాతీయ రహదారిపై బుధవారం కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్‌రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మి, నాయకులు దేశాయి భక్తవత్సలరెడ్డి, సంజీవురెడ్డి, బీఎస్ కలాం, సమరసింహారెడ్డి, ముస్తఫా, సూరి, డీలర్ నరసింహారెడ్డి, ప్రకాష్, హరినాథ్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

కదిరి టౌన్: జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా బుధవారం బీజేపీ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు పీట్ల రామకృష్ణ, గంగాధర్, శరత్‌కుమార్ రెడ్డి, నందిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుకు ఆర్థికసాయం అందజేత



రైతు సుధాకర్‌తో మాట్లాడుతున్న మక్బూల్ అహ్మద్

నల్లచెరువు: మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామంలో రైతు సుధాకర్‌కు చెందిన పాడి ఆవు గత శుక్రవారం పిడుగుపాటుకు గురై మృతి చెందింది. విషయం తెలుసుకున్న కదిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ బుధవారం రైతును పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మొండెం రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అక్బర్ సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, వీరారెడ్డి, హైటెక్ రమణ, అంజి, శంకర, సుబ్బన్న, వేమనారి తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమం ప్రారంభం

తనకల్లు: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని వంకపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అనాథాశ్రమాన్ని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధుల కోసం అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మండల కన్వీనర్ అశోక్‌రెడ్డి, నాయకులు భక్తవత్సలరెడ్డి, సంజీవురెడ్డి, బీఎస్ కలాం, తబ్రేజ్, ముస్తఫా, డీలర్ నరసింహులు, సమరసింహారెడ్డి, వినోద్‌కుమార్, లక్ష్మీరెడ్డి, శివరామిరెడ్డి, తులసమ్మ, సూరి, విశ్వనాథ్‌రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఓడీచెరువు: మండల కేంద్రంలోని స్థానిక ఐటీఐలో బుధవారం పల్లె సింధూరారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ విశ్వనాథరెడ్డి వినతిపత్రం అందజేశారు. అలాగే పుట్టపర్తి మండలం పెడబల్లి పంచాయతీ కార్యదర్శిపై పెడబల్లికి చెందిన రంగప్ప, తిప్పన్నలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని తెలిపారు. వెంటనే జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

సన్మానం

తాడిమర్రి: నూతన డిప్యూటీ ఎంపీడీఓ విజయ్ శేఖర్ నాయుడును బుధవారం ఎంపీడీఓ వెంకట రంగరావు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఈఓఆర్డీ పోస్టును డిప్యూటీ ఎంపీడీఓగా మార్చడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్, ఏపీఎం సాంబశివుడు పాల్గొన్నారు.

క్రిష్ణమూర్తి సేవలు ఎనలేనివి

పుట్టపర్తి అర్బన్: చెర్లోపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన క్రిష్ణమూర్తి సేవలు ఎనలేనివని ఎంఈఓ ప్రసాద్, మాజీ డైట్ ప్రిన్సిపాల్ మునయ్య పేర్కొన్నారు. బుధవారం స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న క్రిష్ణమూర్తి ఉద్యోగ విరమణ చేయడంతో సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఏ నాయకులు పీవీ రమణారెడ్డి, సుబ్బారెడ్డి, రామమోహన్‌రెడ్డి, సుధారాణి, ఉపాధ్యాయులు సుబ్బారావు, వెంకటనారాయణ, శివారెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీలకు 17 యూనిట్ల రుణాలు

బత్తలపల్లి: మండలంలో ఎస్సీ కార్పొరేషన్ కింద వివిధ బ్యాంకుల్లో 17 యూనిట్ల రుణాలు మంజూరైనట్లు ఎంపీడీఓ నరసింహానాయుడు పేర్కొన్నారు. స్టేట్ బ్యాంకు కింద మూడు, యూనియన్ బ్యాంకు కింద ఐదు, బ్యాంక్ ఆఫ్ బరోడా కింద మూడు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బత్తలపల్లి శాఖ కింద రెండు, రామాపురం శాఖ కింద రెండు, అప్పరాచెరువు కెనరా బ్యాంకు కింద రెండు యూనిట్లు మంజూరైనట్లు వెల్లడించారు.

సారా ధ్వంసం

ముదిగుబ్బ: మండలంలో 2020 సంవత్సరం నుంచి 2025 వరకూ వివిధ కేసుల్లో పట్టుబడిన 200 లీటర్ల సారా, కర్ణాటక బ్రాందీ 11 కేసులు, ఆంధ్ర మందు 38 కేసులను బుధవారం అటవీ ప్రాంతంలో ధ్వంసం చేసినట్లు డీపీఓ గోపాల్ నాయక్ తెలిపారు. వీఆర్‌ఓ రేవతి పంచనామా చేసిన అనంతరం సారాను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ శివరాముడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

పుట్టపర్తి టౌన్: పేదల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం నాయకులు విమర్శించారు. ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు స్థలాలు కేటాయించలేదన్నారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీగా వచ్చి ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, ప్రాంతీయ కార్యాదర్శి బ్యాళ్ల అంజి, నాయకులు ముత్యాలు, నాగరాజు, రమాదేవి, పోతక్క, లక్ష్మమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ, లక్ష్మీనరసమ్మ, ఆంజనేయులు, గంగాద్రి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతో ప్రత్యేక గుర్తింపు

తాడిమర్రి: ఉద్యోగిగా ఉత్తమ సేవలు అందిస్తేనే ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ వెంకట రంగారావు పేర్కొన్నారు. ఉపాధిహామీ కార్యాలయంలో పని చేస్తూ బదిలీ అయిన ఏపీఓ సంజీవరెడ్డి (పెనుగొండ), ఈసీ అశోక్‌కుమార్ రెడ్డి (బత్తలపల్లి), టెక్నికల్ అసిస్టెంట్లు నాగలక్ష్మి, రమేష్ (ధర్మవరం), (ముదిగుబ్బ) తదితరులను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ విజయ్ శేఖర్‌నాయుడు, సూపరింటెండెంట్ నాగేంద్ర కుమార్, ఎంఈఓ వెంకటేష్, ఏపీఎం సాంబశివుడు, ప్రతాప్, పంచాయితీ కార్యర్శులు, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోండి

పుట్టపర్తి అర్బన్: జిల్లాలోని పలు గ్రామాల్లో వెలుగు యానిమేటర్లు అవినీతికి పాల్పడి విచ్చలవిడిగా పేదల డబ్బును కాజేస్తున్నా పట్టించుకోరా అని ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జల సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిలి గంగులప్ప ప్రశ్నించారు. బుధవారం డీఆర్‌డీఏ పీడీ నరసయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎర్రవంకపల్లిలో సీసీ సుమారు రూ.2.5 లక్షలను సొంత ఖాతాలకు మళ్లించాడని తెలిపారు. చెన్నేకొత్తపల్లి, మేడాపురం, నాగసముద్రం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో విన్నవించామన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ఓడీచెరువు: మండల పరిధిలోని డబురువారిపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న 98 డీఎస్సీ ఉపాధ్యాయుడు నాగరాజును ఆ గ్రామస్తులు, ఎంఈఓ సురేష్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒంటిపూట బడులు ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకూ ఉపాధ్యాయుడు నాగరాజు విద్యార్థులకు సొంత డబ్బుతో అల్పాహారం అందజేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ చంద్ర, ఉపాధ్యాయులు చంద్రమౌళి, మహేష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కనగానపల్లి: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో చదువుకుంటున్న దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు అందజేశారు. ఎంఈఓ అరుణమ్మ చేతుల మీదుగా దివ్యాంగ పిల్లలకు 2 వీల్‌చైర్లు, 2 వాకర్లు, 3 ఎంఆర్ కిట్లు, 1 హియరింగ్ కిట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ- 2 శ్రీదేవి, ఐఈఆర్టీలు జగదీష్, లలితమ్మ పాల్గొన్నారు.

తెరుచుకోని సచివాలయం



అమడగూరు సచివాలయం వద్ద ఎదురు చూస్తున్న ప్రజలు

అమడగూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయాల్లో సేవలు ఆగిపోతున్నాయి. బుధవారం మండల కేంద్రమైన అమడగూరు గ్రామ సచివాలయం ఒక్క అరగంట కూడా తెరుచుకోలేదు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ సచివాలయం తలుపులు మూసుకునే ఉన్నాయి. సమస్యల పరిష్కారం కోసం చాలా మంది ప్రజలు సచివాలయానికి వచ్చారు. ఎంతసేపటికీ తలుపులు తెరవక పోవడంతో ఎదురు చూసి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ సచివాలయంలో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్, మహిళా పోలీస్ ఆరు మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఏ ఒక్కరు కూడా సచివాలయం తలుపులు తీయకపోవడంతో కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మమతను సంప్రదించగా.. కలెక్టర్ ఆదేశాల మేరకు విజయవాడలో పంచాయతీ రాజ్ దినోత్సవానికి వెళ్తున్నట్లు తెలిపారు. మిగిలిన సిబ్బంది ఉన్నారన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

ధర్మవరం అర్బన్: అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు బుధవారం డీఎస్పీ హేమంత్ కుమార్, పోలీసు సిబ్బందితో పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.